తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

14 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 41

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# పరీక్షలువాయిదా వేస్తే విద్యార్థులకే నష్టం





- ఉద్యోగాల కోసం కొట్లాడి..వాయిదా వేయమంటారా
- ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా
- ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెంటర్ ప్రకటిస్తాం
- యేటి నుంచే రెగ్యులర్‌గా ఫీజు రియంబర్స్‌మెంట్
- త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం
- గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్‌వన్ స్థానం
- జెఎన్‌టియూలో క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**తరంగాలు/హైదరాబాద్,**
పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. -మిగతా 2 లో

## పెన్షన్ డబ్బులు వాపస్ ఇవ్వాలి



- 80 ఏళ్ల వృద్ధురాలికి నోటీసులు
- కాంగ్రెస్ సర్కార్‌వి వింత చేష్టలు అంటూ కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్,** హామీల అమలు, సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కనపెట్టి.. ఇతర పార్టీల నేతల్ని చేర్చుకోవడంపైనే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కొండ నాలుకకు -మిగతా 2 లో



## కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

- కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు
- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక

**తరంగాలు -హైదరాబాద్,**
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. -మిగతా 2 లో

## ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే





- మరో ఐదేళ్ల తరవాత పరిస్థితి ఇప్పుటే చెప్పలేం
- ఏ కూటమిలోనూ లేకపోవడంతో రాజకీయంగా దెబ్బ

**హైదరాబాద్,**
రెంటికి చెడ్డ రేవడి అంటారు...అంటే ఎటూ కాకుండా పోవడం అన్న సామెత. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెసిఆర్‌ల పరిస్థితి ఇలాగే ఉంది. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డారు. ఎందుకు కొరగాకుండా పోయారు. ఇప్పుడున్న వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా -మిగతా 2 లో



## కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలి

**అమరావతి,**
కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం ' -మిగతా 2 లో





## కెయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

### -ఆందోళనకు దిగిన విద్యార్థులు

**తరంగాలు-వరంగల్,**
వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. వర్సిటీలోని పోతన ఉమెన్స్ హాస్టల్‌లోని ఓ గదిలో అర్ధరాత్రి -మిగతా 2 లో



## సిఎం కార్యక్రమానికి ఆహ్వానించరా?

-ఎంపి ఈటెల రాజేందర్ ఆగ్రహం

**హైదరాబాద్,**
సిఎం రేవంత్ సమక్షంలోనే ప్రోటకాల్ విస్మరించడం దారుణమని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి జేఎన్టీయూలో పలు భవనాలను సీఎం -మిగతా 2 లో

## మాదక ద్రవ్యాల నిర్మూలను కృషి చేయాలి



- పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి
- సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం
- స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

**తరంగాలు-హైదరాబాద్,**
డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా -మిగతా 2 లో

# పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే నష్టం

(మొదటి తరువాయి)



గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అభ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప.. వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్నికల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించేది ఇంజనీర్లు మాత్రమేనని... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ - 2024 లోగోను విడుదల చేశారు.ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే

(మొదటి తరువాయి)

కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్‌ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. ఇలా అంతా కెసిఆర్÷–ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలకు కూడా పరిమితం కాక తప్పడం లేదు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాల ను గతంలో ముమ్మరం చేశారు. రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సిన్హ్ వాఘేలా లాంటి వారు కూడా తెలంగాణకు వచ్చి వెళ్లారు. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. రెండు దశాబ్దాల క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా కొద్దికాలం పనిచేసిన శంకర్ సిన్హ్ వాఘేలాను ఆ రాష్ట్ర ప్రజలే మరచిపోయి ఉంటారు. ఇలాంటి వారందరినీ పోగేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుంటున్న కేసీఆర్‌ను చూసి బిఆర్‌ఎస్ నేతలు కెసిఆర్‌ను భావి ప్రధాని అంటూ పొగిడారు. కేసీఆర్ నాయకత్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్నానని, త్వరలోనే కేంద్రంలో మన ప్రభుత్వం ఏర్పడుతుందని పలుబహిరంగ సభలో కేసీఆర్ చెప్పుకొచ్చారు. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్‌ఎస్ నేతలు గట్టిగా నమ్మారు. భావి ప్రధాని అంటూ డబ్బాలు కొట్టారు. మునుగోడు ఉప ఎన్నికతో అప్పటికి కమ్యూనిస్టులు దగ్గరయ్యారు. అయితే వారిదీ కంచం,మంచం పొత్తు లాంటిదే. కెసిఆర్ రంగు తెలియడంతో వారు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు తాను దూరం పెట్టిన కమ్యూనిస్టులను మునుగోడు కోసం అక్కున చేర్చుకున్నారు.

## కెయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

(మొదటి తరువాయి)

స్లాబ్ కుప్పకూలింది. అయితే ఆ సమయంలో గదిలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో ఉండాలంటే ప్రాణాలమీదికి వస్తున్నదని, ఎన్నిసార్లు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతున్నదని చెప్పారు. హాస్టల్ వార్డెన్‌ను నిలదీశారు. పైకప్పు ఊడిన ఘటనపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాణిరుద్రమదేవి హాస్టల్‌ను పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని నిలదిశారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనతో వాగ్వాదానికి దిగారు. రిజిస్ట్రార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.కాగా, గత నెల 29న వర్సిటీ క్యాంపస్‌లోని ఉమెన్స్ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడటంతో పీజీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న లూనావత్ సంధ్య అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఫ్యాన్ మీదపడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. తోటి విద్యార్థులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో హాస్టల్‌లోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కేయూలోని రాణిరుద్రమ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ మల్లారెడ్డి పరిశీలించారు. దీంతో విద్యార్థులు ఆయన్ను అడ్డుకున్నారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ గో బ్యాక్ అంటూ

## మాదక ద్రవ్యాల నిర్మూలను కృషి చేయాలి

(మొదటి తరువాయి)

ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చన్నారు. కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో స్జబెక్ట్ నేర్పించడమే కాదు.. మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా? డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని సిఎం చెప్పారు. మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు అని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. సమస్యలకు భయపడి పారిపోవద్దు? నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్‌గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. రోజుకు 16 గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో? అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది? మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది.

## పెన్షన్ డబ్బులు వాపస్ ఇవ్వాలి

(మొదటి తరువాయి)

మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ సెటైర్స్ పేల్చారు. తాము వస్తే కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఇదివరకే ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కి తీసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏవో కారణాలు చెబుతూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపాలని నోటీసులు ఇస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 80 ఏళ్ల ముసలమ్మ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా రూ.72 వేలు వెనక్కు కట్టాలని నోటీసులు ఇచ్చారు. ఒంటరి మహిళ, పక్షవాతంతో బాధపడుతూ ఉన్న ఇలాంటి వృద్ధుల నుంచి గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నించడం అమానవీయ వైఖరికి నిదర్శనం. కనుక వెంటనే పేదల మీద ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలే తిరగబడతారు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలి

(మొదటి తరువాయి)

ఎట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా' అని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు.

## కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

(మొదటి తరువాయి)

మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.

## సిఎం కార్యక్రమానికి ఆహ్వానించరా?

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి తనకు ఆహ్వానం అందలేదంటూ మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో స్థానిక ఎంపీ అయిన తనకు ఆహ్వానం పంపకుండా అధికారులు ప్రోటోకాల్ విస్మరించారని మండిపడ్డారు. దీనిపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఉద్దేశ్య పూర్వకంగానే తనను పిలవకుండా అవమానించారంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరనున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. కనీసం శిలాఫలకంలో అయినా తన పేరు ఉందో లేదోనంటూ ఎంపీ ఈటల రాజేందర్ ఆరా తీస్తున్నారు.

# మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

-సిపిఎం సంతకాల సేకరణ.
-మాటూరి బాలరాజు
-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్.



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.వలిగొండ మండలం 37 గ్రామపంచాయతీలతో జిల్లాలోనే అతిపెద్ద మండలంగా ఉండడంతోపాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం మండల కేంద్రంలోఅందుబాటులో లేక భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వేలాది రూపాయల అదనపు భారాన్ని భరించాల్సి వస్తుందని వెంటనే వలిగొండలో స్థానిక సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్స్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అనేక సంవత్సరాల నుండి కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు గత ప్రభుత్వాలు ఏమాత్రంస్పందించలేదన్నారు ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే స్పందించి వలిగొండ మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లుయాదగిరి,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కందడి సత్తిరెడ్డి,కవిడే సురేష్,దుబ్బ లింగం,నాయకులు దొడ్డి భిక్షపతి,రాదారపు మల్లేశం,జక్కా రాఘవరెడ్డి,బండమీది సుందరయ్య,చేగురి నర్సింహా,మాడుగుల వెంకటేశం,మందుల యాదయ్య,ఏటేల్లి నర్సింహా,మంగ పాండు,వేముల నాగరాజు,పోలేపల్లి స్వామి,బండమిది సత్తయ్య,జరుగుమల్ల శ్రీకాంత్,మైసోళ్ల నరేందర్,పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర అమరావతికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి శనివారం రోజు ఉదయం గుండె పోటుతో మృతిచెందరు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గుండాల మండలం మరిపడిగా గ్రామంలో అమరావతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరావతి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బీర్ల ఐలయ్యతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యదగిరిగౌడ్,మధుసూదన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వివిధ కార్పొరేషన్ చైర్మన్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు

-ఎస్సీ 57 ఉపకులాల రాష్ట్ర కన్వీనర్ పిల్లుట్ల పశుపతి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం సోమవారం గ్రామా నివాసి అయిన కళామతల్లి ముద్దుబిడ్డ ఎస్సీ 57 ఉపకులాల రాష్ట్ర కన్వీనర్ పిల్లుట్ల పశుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ గా నియమితులు అయిన అలేఖ్యా పుంజాలని,యస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరి ప్రీతంను హైదరాబాద్ లో వారి కార్యాలయం నందు నూతనగా పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత కాలాను గుణంగా సాంస్కృతిక విలువలను దానిపై ఆధార పడిన జీవన విలువలను తెలంగాణ కళను జాతీయ అంతర్జాతియ స్థాయిలో ప్రతిభ ఉండే విధంగా మరియు కళాకారులను గౌరవ ప్రధంగా చూసి వారి అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సినిమా రంగాన్ని తలదాన్నే విధంగా గ్రామీణ కళలకు అవకాశం కల్పిస్తూ కృషి చేయాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాగరాజు,శ్యామ్,రాజు,సిద్దులు, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి





-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందచేత

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
గ్రామపంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి తుర్కపల్లి మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామపంచాయతీ ఉద్యోగులందరూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి గ్రామపంచాయతీ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కోరడం జరిగింది. 51వ జీవో రద్దు, ఎంపీడబ్ల్యూ మల్టీపర్పస్ విధానం రద్దు, కారోబార్ లకు స్పెషల్ స్టేటస్ కేటాయించాలి. పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల జీతాలు ట్రెజరీ నుండి నేరుగా ఇవ్వాలి. ప్రమాద బీమా వర్తింపు. ఉద్యోగభద్రత కల్పించాలి, వేతనాలపెంపు మొదలైనటువంటి డిమాండ్లపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు ఈనెల తేదీ :24-07-2024 నుండి ప్రారంభమవుతున్నందున ఆ సమావేశాల్లో గ్రామపంచాయతీ ఉద్యోగుల యొక్క డిమాండ్లను చర్చించి నెరవేర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు పల్లెపాటి బాల నరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ప్రచారకార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి మల్లేష్, కోశాధికారి కృష్ణ, కార్యవర్గ సభ్యులు గణేష్, శంకర్, పద్మ, బుజ్జి, ఆనందం, సక్రో,సుశీల, కర్ణాకర్,లక్ష్మీ,పుష్ప,రాజేశ్వరి,సత్తమ్మ, బిక్షపతి, సురేష్, మల్లేష్, పాచ్య, పరశురాం, నాగేష్, కిష్టయ్య, లావణ్య, అనిత, వెంకులు,ఎల్లమ్మ, భాగ్య,అమృత, లక్ష్మి, నర్సింహులు, ఎల్లమ్మ, చంద్రమ్మ, భవానేశ్వరి, ప్రశాంతి, మహేష్, రాజు, శ్రీనివాస్, రాజు, మొదలైన గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలు సత్తమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద రాజు తల్లి సత్తమ్మ శుక్రవారం రోజు సాయంత్రం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దిగోజు నర్సింహ చారి మృతురాలు బూడిది సత్తమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, తండ శ్రీశైలం గౌడ్,నాగం లక్ష్మారెడ్డి,కొండపల్లి ముత్యాలు, బొబ్బలి అంజిరెడ్డి,బూడిద శేఖర్ గౌడ్,ఉగ్గె నరేష్, తవిటీ రాజు, కొంగరి విద్యాసాగర్,తొండల అనిల్, దీగోజు సురేంద్రచారి,గట్టు రాజు,కోరే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వానలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు

-ఆదుకోవాలని ప్రభుత్వానికి వినతి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులతో రైతులకు తీవ్రమైన ఇక్కట్లు నెలకొన్నాయి. వర్షాకాలం ప్రారంభం అయిందని సంతోషించే లోపే రైతులకు వర్షాలు లేక పెట్టిన గింజలు మొలకత్తలేక మొలకెత్తిన మొక్కలు వాడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన నేటికి ఆత్మకూరు(ఎం)మండలంలో గట్టిగా చినుకు పడిన జాడనే కన్పించటం లేదు. దీంతో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటి పోయి ఎండిపోతున్న పరిస్థితి గ్రామాల్లో కన్పిస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో వ్యవసాయం వర్షాల మీద ఆధారపడి చేస్తున్న నేపథ్యంలో రైతులు వర్షాల పైన పూర్తిగా ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు అప్పులు తీసుకువచ్చి వర్షాలు పడుతాయనీ సాగు చేస్తున్న నేపథ్యంలో నైరుతి రుతుపవనాలు యొక్క ప్రభావం లేకపోవడంతో నేటికీ సగభాగం పూరైన కూడా వర్షాలు పడకపోవడంతో రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
తెలంగాణ రాష్ట్రంలో వున్న ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాథ్ ముదిరాజ్అన్నారు.మండల కేంద్రంలో శనివారం ముదిరాజ్ మహాసభరాష్ట్రఅధ్యక్షులు,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 20 తేదీ వరకు రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇవ్వాలని గోడ పత్రికనుఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని,ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరుచేయాలని,చెరువులుకుంటలపైముదిరాజులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని,మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75% సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయుటకు 1000 కోట్లు మంజూరు చేయాలని,50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజుకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవి ముదిరాజ్ అరూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ నిమ్మల గుట్ట ముదిరాజ్ సభ్యులు నిమ్మల రవి ముదిరాజ్,నిమ్మల బిక్షంముదిరా,నిమ్మల స్వామిముదిరాజ ,వేల్పులకిష్టయ్య ముదిరాజ్,సింగారంశ్రీనుముదిరాజ్,బొద్రబోయిన రాజేష్,ముదిరాజ్,సారగండ్ల మత్స్యగిరి ముదిరాజ్,నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరానికి బ్రాండ్ ఇమేజ్ ఉండాలి





## -మంత్రి తుమ్మల

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధి పై కార్పొరేటర్లు,అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఖమ్మం నగరం అందంగా, పరిశుభ్రంగా,అందరికి ఆమోదయోగ్యంగా ఉండాలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని, ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని, వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, వీధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజ్ లు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా వుండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండ చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే, వెంటనే నియంత్రించాలని, సరఫరా సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. మీడియన్స్ లో, రోడ్ల కిరువైపుల మంచి మొక్కలు నాటాలని, మొక్కలు నాటేటప్పుడు పైన కరంట్ తీగలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా వుండేలా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. రోడ్ల వెడల్పుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్ల వెడల్పుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రోడ్ల వెడల్పుకు ప్రజలను ఒప్పించాలన్నారు. వాహనాలు ఖమ్మం నగరంలోకి రాకుండా, హైదరాబాద్ తరహాలో అమరావతి- దేవరాంపల్లి రింగ్ రోడ్ నిర్మాణం చేపడతామన్నారు.రోడ్లన్నీటికి సర్వీస్ రోడ్ల ఏర్పాట్లు చేస్తామన్నారు.వర్షాకాలం తర్వాత నగరంలో శాశ్వత పనులపై కార్యాచరణ చేయాలన్నారు.అసెంబ్లీ తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటుచేసి, నగర అభివృద్ధికి చేయాల్సిన పనులకు కార్యరూపం తెస్తానన్నారు.ఈ మూడు నెలలు తాత్కాలిక ఏర్పాట్లతో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,నగర అభివృద్ధికి ప్రగతి ప్రణాళిక చేయాలన్నారు.ఆదాయం పెంపుకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తి, వాణిజ్య, నీటి పన్నుల వసూలు వంద శాతం జరగాలన్నారు.టౌన్ ప్లానింగ్ ద్వారా లే అవుట్ అనుమతుల నుండి ఆదాయం పెంచుకోవాలన్నారు.అనుమతి లేకుండా,అనుమతుల విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ముందస్తుగా హెచ్చరికలు చేస్తే, సర్దుబాటు చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు.చెత్త సేకరణ సమర్థవంతంగా చేయాలన్నారు. ప్రజల సమస్యలపై స్పందించి, మెరుగైన సేవలు అందించాలన్నారు.సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,శానిటేషన్ ప్రణాళిక చేసినట్లు,వార్డుల వారిగా కార్పొరేటర్లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏబిసి కేంద్రం ద్వారా త్వరలో కుక్కల జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జేసిబి, ట్రాక్టర్, పరికరాల మరమ్మత్తులు చేపట్టి, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. అంతకుముందు నగరపాలక సంస్థ కు మంత్రి హోదాలో వచ్చిన మంత్రిని మేయర్, కార్పొరేటర్లు సన్మానించారు. సమీక్షలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్ఇ సురేందర్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వర్ణమాలతో పెళ్లి ఆహ్వానం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలుగు అక్షరాలన్నింటితో పెళ్లి ఆహ్వానం ఎలా ఉంటుంది అనేది తెల్పిన అక్షరశిల్పి చెక్కిన అక్షర వర్ణమాల పెళ్లి ఆహ్వానంఅ :- అరుదైన అమ్మాయి. ఆ :- ఆకతాయి అబ్బాయి.ఇ :- ఇద్దరికి.ఈ :- ఈడు జోడి కుదిరి. ఉ :- ఉంగరాలను తొడిగి. ఊ :- ఊరంతా ఊరేగించారు. ఋ :- ఋణాల కోసం. ఎ :- ఎ వరెవరినో అడుగుతూ ఉంటే. ఏ :- ఏనుగు లాంటి కుభేరుడితో అడిగి. ఐ :- ఐశ్వర్యం అనే కట్నం ఇచ్చి. ఒ :- ఒకరికి ఒకరు వియ్యంకులవారు. ఓ :- ఓర్పుతో ఒప్పందం చేసుకొని. ఔ :- ఔదార్యాని ఇరు కుటుంబాలకు. అం :- అందించాలని కోరుకుంటూ.అః :- అః అంటూ. క :- కలపతో తయారయిన పత్రికలపై కలంతో రాసిచ్చి. ఖ :- ఖడ్గలతో నరికిన పందిరి ఆకులను. గ :- గడప ముందుకు తీసుకొచ్చి. ఘ :- ఘనమైన ఏర్పాట్లు చేయించి. చ :- చాపుల (బట్టలు)నింటిని కొని. ఛ :- ఛత్రం (గొడుగు) పట్టి గండదీపాని. జ :- జరిపిస్తూ. ఝ :- ఝాము రాత్రి దాక. ట :- ట పకాయలను కాలుస్తూ. ఠ :- ఠీవిగా (వైభవంగా). డ :- డ ప్పులతో. ఢ :- ఢం ఢం అని శబ్దాలతో సాగుతుంది. ణ :- కంక ణా లు చేతికి కట్టుకొని. త :- తట్టలో తమలపాకులు పట్టుకొని. థ :- థమన్(మ్యూజిక్ డైరెక్టర్) డప్పులతో. ద :- దగ్గరి బంధువులను పిలిచి. ధ :- ధ నవంతులను కూడా పిలిచి. న :- న అనే నలుగురిని పిలిచి. ప :- పది మందిని పలకరిస్తూ. ఫ :- ఫంక్షన్ కి రావాలని చెప్తూ. బ :- బ లగాలతో బంగారం దుకాణాలకు వెళ్లి. భ :- భటువులని (ఆభరణాలు) కొని.మ :- మంగళ స్నానాలు చేయించి, రాజసూయ. య :- యాగం లాంటి పెళ్లికి. ర :- రా రండోయ్ వేడుక చూద్దాం అని చెప్పి. ల :- లక్షణమైన. వ :- వధూవరులను మీరు. శ :- శతమానం భవతి అని. ష :- షరతులు లేకుండా ఆశీర్వదించడానికి. స :- సప్తపది (పెళ్లి) వేడుకలో. హ :- హంగు ఆర్భాటాలతో రెడీ అయిన మండపంలో. ళ :- క ళ త్రం (భార్య) కాబోతున్న ఆమె ప్రక్కన వరుడు కూర్చొని. క్ష :- క్షత్రియ చెంత ఉండే బ్రాహ్మణుల సాక్షిగా జరిగే ఈ పెళ్లికి. ఱ :- ఱండితెలుగు భాష చమత్కారాలు ఎంతో వైవిధ్యంగా ఉంటుంది.దేశ బాషలందు తెలుగు లెస్సా అని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సాయి గౌడ్ ని పరామర్శించినతొౌర్రవిష్ణు

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ బావ మరిది మద్దెల సాయి గౌడ్ మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మద్దెల సాయి గౌడ్ ని ప్రముఖ పారిశ్రామిక వేత్త , జిల్లా కాంగ్రెస్ నాయకులు తొౌర్ర విష్ణు పరామర్శించారు . సాయి గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు . మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లని కోరారు . బీసు చందర్ గౌడ్ కి ధైర్యం చెప్పి మన గ్రామ దేవత సాగుబాయి మైసమ్మ తల్లి ఆశీర్వాదంతో సాయి గౌడ్ క్షేమంగా ఇంటికి రావాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో శ్రీసాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ , సినీ హీరో బీసు రణధీర్ గౌడ్ , మద్దెల సాయి గౌడ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## తాండ్ర అమరావతి మృతదేహానికి నివాళులు అర్పించిన యాదగిరిగుట్ట, ఆలేరు తాజా మాజీ ఎంపీపీలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి హఠాత్ మరణం చెందినది. వారి పార్థివాదేహానికీ పూలమాలవేసి నివాళులర్పించిన యాదగిరిగుట్ట ఆలేరు ఎంపీపీలు చిర శ్రీశైలం, గంధమల్ల అశోక్, యాదగిరిగుట్ట మండల పార్టీధ్యక్షుడు కానుగు బాలరాజు,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మృతుల కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందించిన మిత్రులు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేటలో మృతి చెందిన వరిమడ్ల సత్తయ్య, ఎలగందుల బుచ్చిరాములు కుటుంబ సభ్యులకు 50 కిలోల చొప్పున బియ్యం అందించిన మిత్రులు.అందిచిన వారిలో మహేందర్ గౌడ్, తిరుమలేష్ ,రమేష్ గౌడ్, అంజయ్య, వేణు, చందు, కనకరాజు, కనకయ్య, కనకేష్, సురేష్,నాని, అవినాష్, మహేష్, రామాంజి, బాలకిషన్, వెంకటేష్, నందు, యాదగిరి, గోపి, ప్రశాంత్, పరుశురాములు మరియు ఇరు కుటుంబాలకు చెందిన సభ్యులు వారివారి గృహలవద్ద పాల్గొన్నారు.

## ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు కలిశారు.శనివారం హన్మకొండలోని ఎంపీ డాక్టర్ కడియం కావ్య నివాసంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,చీటూరి రాజు,మహిళా కాంగ్రెస్ నేతలు లింగం రజిత రెడ్డి,పాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట ఎన్నోవేటర్ కార్యక్రమం

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నిటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని,



కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధా నించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి నియమిస్తుందని, ఇన్నోవేషన్ మిత్రులుగా జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పని చేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో, విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు,సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హైరిజల్యూషన్), ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ జి.రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతిచెందిన తాజా గుండాల మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి శనివారం(13.7.24) ఉదయం 6 గంటలకు ప్రాంతంలో గుండె పోటుతో స్వర్గీయులయ్యారు. ఆమె అంత్యక్రియలు స్వగ్రామమైన గుండాల మండలం మరిపడగ గ్రామంలో జరగనున్నాయి



# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ కృష్ణారావు

**-శభాష్ ఖమ్మం ట్రాఫిక్ పోలీస్**
**-చాకచక్యంగా వ్యవహరించి ఖమ్మం ట్రాఫిక్ పోలీస్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : శనివారం ఖమ్మంలో ఒక ఆటోలో ప్రయాణికురాలు ప్రయాణిస్తూ తన యొక్క విలువైన సెల్ఫోన్ ఆటోలో మర్చిపోయింది. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ప్రయాణికురాలు ఫిర్యాదు చేసిన కొద్ది నిమిషాల్లోనే ఖరీదు ఐన సెల్ ఫోనును ప్రయాణికురాలుకు అందజేసిన ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ సాయంతో అందజేశారు.ఎవరైనా వస్తువుని పోగొట్టుకుంటే దొరికింది మనకు లెక్క అనుకునే ఈసమాజంలో ఒక ఆటోలో ప్రయాణికురాలు 20వేల రూపాయల ఖరీదైన సెల్ ఫోనును మర్చిపోయి0ది.బాధితురాలు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించగా ట్రాఫిక్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ కు ఫోన్ చేసి..తన ఫోన్ ను తనకు అందజేసిన ఘటన శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకివెళితే..ప్రయాణికురాలు శిరీష ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీసిటీ ప్రాంతం నుంచి ఆటోలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ కు పయనమయింది..ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ ప్రాంతం వద్దకు రాగానే ప్రయాణికురాలు శిరీష ఆటో దిగి తన సెల్ ఫోను ఆటోలో మరిచిపోయింది.కొంత దూరం వెళ్ళాక ప్రయాణికురాలు సెల్ ఫోనును పోగొట్టుకున్నానని గ్రహించి వెనువెంటనే సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించింది.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐ అమీర్ అలి, కానిస్టేబుళ్లు జి శ్రీనివాస్ , దేవేందర్ లు ప్రయాణికురాలు శిరీష పోగొట్టుకున్న ఫోన్ కు ఫోన్ చేయగా ఆటోడ్రైవర్ కృష్ణారావు ఫోన్ కాల్ ను లిఫ్ట్ చేశాడు.పోలీసులు చాకచక్యంగా ఆటో డ్రైవర్ ను సెల్ ఫోన్ ను తీసుకొని వచ్చే విధంగా మానవీయతతో కూడిన సంభాషణలను ఆటో డ్రైవర్ కృష్ణారావుతో సంభాషించగా ఆటోడ్రైవర్ కూడా తన మానవీయతను చాటుకుని సెల్ ఫోన్ ను తీసుకుని వచ్చి ఖమ్మం ట్రాఫిక్ పోలీసులకు అందించాడు.. ఈక్రమంలో ప్రయాణికురాలు శిరీష పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను పోలీసుల సమక్షంలో అందజేశారు.ఈసందర్భంగా మానవీయతను చాటుకున్న ఆటో డ్రైవర్ కృష్ణారావును పోలీసులు అభినందించగా.. వెంటనే స్పందించి ఖరీదైన ఫోన్ ను ప్రయానికురాలు శిరీషకు అందజేసిన ట్రాఫిక్ పోలీసులను ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, సిఐ మోహన్ బాబు ప్రత్యేకంగా ప్రశంసించారు..విధి నిర్వహణలో ఇలా ఎలెర్ట్ గా ఉంటూ.. ప్రజల ధన, మాణ, ప్రాణాలను కాపాడుతూ.. ఫ్రెండ్లీ పోలీసుగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

# తాండ్ర అమరావతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి శనివారం రోజు ఉదయం గుండె పోటుతో మృతిచెందరు. ఈ విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గుండాల మండలం మరిపడిగ గ్రామంలో అమరావతి పార్థివాదేహానికీ నివాళు లర్పించారు. వీరివెంటా మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రోడ్లపై ఇసుక లారీల నిలుపుదలపై
## టియస్ ఎండిసి పి. ఓ ను నిలదీసిన సిపిఎం నాయకత్వం



తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :- శని వారం రోజు మండలంలో నడుస్తున్న ఇసుక ర్యాంపుల వలన ప్రయాణికులు అనేక అవస్థలు పడుతూ వాహనాలు ప్రమాదానికి గురికావడంతో శనివారం నాడు పాత్రా పురం, గ్రామం నుంచి మండల చివర గ్రామాల వరకు రోడ్లకు ఇరువైపులా లారీలను నిలుపుదల చేయటం వలన 35 కిలోమీటర్ల వరకు ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుంది అన్నారు, సిపిఎం నాయకత్వం పరిశీలనకు వెళ్లగా అటుగా వచ్చిన టీ.ఎస్.ఎం.డి.సి ,పి.ఓ శ్రీ రాముల వాహనాన్ని అడ్డుకొని, ఈ యొక్క ఇబ్బందుల గురించి ప్రశ్నించారు, దానికి బదులుగా పిఓ గారు సమాధానం చెబుతూ హెడ్ ఆఫీస్ నుంచి బల్కుగా (డిడి) లు వందలాది లారీలు రావడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని అన్నారు. రేపటి నుంచి నాలుగు రోజులపాటు లోడింగ్ నిలుపుదల చేస్తామని మండలంలో ఉన్న ర్యాంపుల, అనుగుణంగా ఇబ్బందులు తలెత్తకుండా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా లారీ డ్రైవర్ల దగ్గర ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్లు అదనంగా ఒక్కొక్క లారీకి 4000 రూపాయలు వసూలు చేస్తున్న విషయాన్ని సిపిఎం నాయకత్వం పి ఓ గారి దృష్టికి తీసుకెళ్లగా అట్టి విషయంపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి .సాంబశివ గ్యానం వాసు, కట్ల నరసింహ చారి ,కోకిల మాణిక్యం, బి విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎలిమినేటి జంగారెడ్డి



తరంగాలు ,ఆలేరు ఆర్సీ యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండల ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి మేడారంలో కొలువైన వన దేవతలు , కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారం అయిన సమ్మక్క తల్లి , సారలమ్మ తల్లుల గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ ఎంతో పరమ పవిత్రమైన ఈ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క తల్లిని , సారలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . జంపన్న వాగులో స్నానాలు చేసి అమ్మ వార్ల గద్దెలను భక్తి శ్రద్ధలతో పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని స్వచ్ఛంగల్ల తల్లులు సమ్మక్క , సారలమ్మ అని అన్నారు . నమ్మి కొలిస్తే వెంట నడిచే తల్లులను నిత్యం స్మరించుకోవాలని అన్నారు . ములుగు జిల్లాకి సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .

# మంత్రి తుమ్మల మార్క్

**-తన మాటే ఒక శాసనం**
**-ఖమ్మం లెజెండ్**
**-శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఘనత మంత్రి తుమ్మల దే**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : అభివృద్ధి పనుల కోసం పరుగులు పెట్టించే నేతగా మంత్రి తుమ్మల కి మంచి పేరు.జలాశయాలు, రహదారులు అభివృద్ధిలో తుమ్మలదే పైచేయి,మాటచ్చిడంటే మా మాటకు తిరుగుండదనేది నగ్నసత్యం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరంతరం పరితపిస్తూ ఒక్కొక్కటి అమలుకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మార్క్ చూపించి నాటి నుంచి నేటి వరకు ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి అనేది తన ఆశ. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల వేసిన శిలాఫలకాలు అందరికి కన్పిస్తుంటాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాయకన్గూడెం నుంచి మొదలుకుంటే వాజేడు, వెంకటాపురం వరకు తుమ్మల చేసిన అభివృద్ధిని అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా నలుగురికి ఉపయోగపడేలా చేసిన కార్యక్రమాలే ఈ స్థాయికి తీసుకొచ్చాయి. నాకు గెలుపోటములు కాదు.. నేను చేసిన అభివృద్ధే అందరికి ఆదర్శమంటూ తుమ్మల నాగేశ్వరరావు సభలు, సమావేశాల్లో నిత్యం చెప్తున్నా మాటలివి. మీరు సొంత పనులు కాదు.. జనాలకు ఉపయోగపడేలా పనులు సూచించండి.. అవి అందరికి గుర్తు ఉంటాయి.. అందరికి ఉపయోగపడుతాయంటూ నలుగురికి మంచి చేసేలా చూస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తుమ్మల నాగేశ్వరరావు చిన్న నీటిపారుదల, భారీ నీటిపారుదల, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రిగా పని చేశారు. నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా,ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయాల్లో ఉమ్మడి రాష్ట్రంలోనే తుమ్మల మంచి పేరు సంపాదించాడు. పని రాక్షసుడిగా కూడా పేరు స్యాధించిన తుమ్మల నాగేశ్వరరావు క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు ఎంత వరకు సేవ చేయాలో... ఎంత వరకు ఉపయోగపడగలవచ్చు.. అనే అంశాలను భేరిజు వేసుకొని అప్పటి పరిస్థితులకు తగ్గట్టుగా పనులు చేపించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పని చేసే మంత్రిగా పేరు తెచ్చుకున్న తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి రాష్ట్రంలోనే జలాశయాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ప్రాజెక్టల రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రస్తుతం కూడా తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి శిలాఫలకాలే దర్శనమిస్తూ అభివృద్ధిని సూచిస్తున్నాయి. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద మెచ్చిన నేతగా సామాన్యుడికి అందుబాటులో ఉండటంతో సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కృషి చేసిన నేతల్లో తుమ్మల కి పెద్దపీఠ ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో అగ్రికల్చర్, కో ఆపరేటివ్, మార్కెటింగ్ అండ్ హ్యాండ్లుమ్స్ అండ్ టెక్స్టైల్స్ మంత్రిగా కొనసాగుతూ అభివృద్ధిలో జిల్లాను ముందుంచటంలో తన పాత్ర కీలకం.రాష్ట్ర విభజన అయినా రాష్ట్ర విభజన తర్వాత కూడా తుమ్మల నాగేశ్వరరావు తన చాతుర్యతతో జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టించగలిగాడు. రాష్ట్ర విభజన తర్వాత 2014వ సంవత్సరంలో సారపాక భద్రాచలంను అనుసంధానం చేస్తూ నిర్మించతలపెట్టిన బ్రిడ్జికి తుమ్మల నాగేశ్వరరావు వివిధ మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయగా.. ఆ తర్వాత వివిధ కారణాలతో ఆ పనులను చేపించిన వారే కరువయ్యారు.2024వ సంవత్సరంలో తుమ్మల మంత్రి అయిన ఆ పనులను వేగవంతం చేయించి పదేళ్ల తర్వాత బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేసేలా చేసిన ఘనత కూడా తుమ్మల కే దక్కింది.ఉమ్మడి జిల్లాలో తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతరం శ్రమించే వ్యక్తిగా తుమ్మల పేరుంది. ఆయన చేసిన అభివృద్ధిని అంత ఇంత కాదు...గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నక్సల్స్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులు చేసి ఔరా అన్పించారు. సుధీర్ఘకాలం మంత్రిగా పని చేసిన ఆయన ఏజన్సీ ప్రాంతంలో సైతం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం నాడు పెద్ద చర్చనీయాంశంగా ఉండేది. అలాంటి ఏజన్సీ ప్రాంతవాసులు కూడా ప్రస్తుతం రాష్ట్రాలు, జిల్లాలు విభజన అయినా... తుమ్మల చేసిన అభివృద్ధి ఇది అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో నిలిచిన వ్యక్తిగా మంత్రి తుమ్మల కి పేరుంది.చిరకాల కోరిక భక్తరామదాసు ప్రాజెక్ట్ ద్వారా వేల ఎకరాల్లో పంటలు పండి రైతాంగం ఆనందంగా ఉంటున్న క్రమంలోనే సీతారామ ప్రాజెక్ట్తో తన కల సాకారం చేసుకోవాలన్నది తుమ్మల నాగేశ్వరరావు. 2014లో మంత్రిగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రితో కలిసి సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి తన కల సాకారం చేసుకోవాలన్నదే తన లక్ష్యంమని, ఈ ప్రాజెక్ట ద్వారా వేలాది మంది ఎకరాల్లో పంటలు పండే అవకాశం ఉండగా... వందలాది మంది రైతులు ఆనందంతో ఉండే అవకాశం ఉండగా..ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కానున్నదనేది తుమ్మల కోరిక. అయితే తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉన్న సమయంలో పనులు వేగంగా జరగ్గా... ఆ తర్వాత ఆ ప్రాజెక్ట్ను పట్టించుకున్న నాదుడు లేడు. 2024వ సంవత్సరంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వరరావు తన కోరికను నెరవేరాలనుకునే లక్ష్యంతో.. తక్షణమే సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. మంత్రి ఆదేశాలమేరకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయికి కదిలి.. పనులు ముగింపు దశకు తీసుకొని రావటంతో కీలకపాత్ర పోషించారు. ట్రయల్ రన్తో తుమ్మల ఆనందం ఇటీవల సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ వేసిన సందర్భంలో తుమ్మల నాగేశ్వరరావు తన ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. తన ఏకైక కోరిక ఒక్కటేనని... నేను చేసే అభివృద్ధి మీకు ... మీ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యం తనదని మీరు ఈ ప్రాజెక్ట్ కింద పంటలు సాగు చేసుకొని మంచిగా ఉంటే మీ పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారనే ఆశాభావం తనదన్నారు. మనం చేసే ప్రతి కార్యక్రమం మనతో పాటు మన భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధిలో ముందుండాలనేది తన ఆకాంక్షగా చెప్పుకోచ్చారు. రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలన్నదే తన ఏకైక లక్ష్యమంటున్నారు. తుమ్మల ముద్ర ఇలా ఖమ్మం ఎమ్మెల్యేగా విజయం సాధించిన తుమ్మల నాగేశ్వరరావు. రాష్టమంత్రివర్గంలో వ్యవసాయ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో తుమ్మల నాగేశ్వరరావు అనతికాలంలోనే తన ముద్ర వేశారు.. ఆరు నెలల కాలంలోనే తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి చేసిన ప్రజానీకం తుమ్మలంటేనే అభివృద్ధి అనేది మాటలు కాదు.. చేతలు అని చెప్పుకునే స్థాయికి తీసుకొచ్చారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 6.8కోట్ల పనులిలా మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు 8.8కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు ఆరు నెలల్లోనే జిల్లాకు తీసుకొని రాగలిగారు. ఐటీహబ్ నుంచి సీఆర్జి టవర్స్ వరకు వర్షపు నీరు వెళ్ళేందుకు డ్రైనేజీ నిర్మాణం కోసం 2కోట్ల రూపాయలను మంజూరు చేశారు. డంపింగ్ యార్డుకు వెళ్ళేందుకు రహదారి నిర్మాణం కోసం 1.15కోట్ల రూపాయలు, 18వ డివిజన్లోని శ్రీరామ్హిల్స్ వెనుకభాగం వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు 1.35కోట్లతో రూపాయలతో డ్రైనేజీని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. 33వ డివిజన్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, సీసీ రోడ్ల నిర్మాణానిక 35లక్షల రూపాయలను మంజూరయ్యాయి. 35వ డివిజన్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ నిర్మాణానికి 1.95కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఔటర్రింగ్ రోడ్కు 125కోట్లు ఖమ్మ0కురవి జాతీయ రహదారి, నాగపూర్ అమరావతి రహదారులను అనుసంధానం చేస్తే ఖమ్మంకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పడనున్నది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో వివిధ జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుండగా...ఆయా ప్రాంతాల్లో రింగ్ రోడ్కు అవసరమైన పనులు సైతం జరుగుతున్నాయి. ఖమ్మం-కురవి, నాగపూర్-అమరావతి రహదారులను ఖమ్మం రూరల్ మండలం కాజిరాజుగూడెం నుంచి కామంచికల్ వరకు 7కిలోమీటర్ల దూరం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేస్తే ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పడనున్నది.ఇందుకోసం 125కోట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేసేలా చేశారు.ఈ నిధులతో పనులు పూర్తయితే ఖమ్మం ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఔటర్ రింగ్ రోడ్ కల నెరవేరనున్నదన్నారు.

# బోడ శ్రావణ్ కుమార్ ని ఓదార్చిన మంత్రి తుమ్మల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం గోపాలపురం : కాంగ్రెస్ నాయకులు బోడ శ్రావణ్ కుమార్ మాతృమూర్తి గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలిసినదే. ఈ సమాచారాన్ని తెలుసుకొని శనివారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రావణ్ కుమార్ ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ,సాదు రమేష్ రెడ్డి ,గుత్తా వెంకటేశ్వర్ రావు,కమర్తపు మురళి, తుపాకులు ఏలగొండ స్వామి, మల్లిదు జగన్,నేరెళ్ల లక్ష్మణరావు,కమతం రామకృష్ణ,తోట ప్రసాద్,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు తనిఖీ చేశారు. డార్మెటరీ, డైనింగ్, కిచెన్, టాయిలెట్లు పరిశీలించారు. 432 మంది విద్యార్థినులకు వసతికి భవనం సరిపోవడం లేదని, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కిచెన్ లో స్టీమ్ తదితర వస్తువులు పనిచేయక ఉండడం చూసి, వెంటనే మరమ్మత్తులు చేపట్టి, వినియోగం లోకి తేవాలన్నారు. త్రాగునీటి ఆర్వో ప్లాంట్ విషయమై మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి, వాడకంలో లేని టాయిలెట్ బ్లాక్ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతను పాటించాలని, పాఠశాల లోపల, ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని, వర్షాకాలం దోమల నియంత్రణకు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు.



విద్యార్థినులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, బోధన గురించి అడిగారు. పిఇటి, తెలుగు ఉపాధ్యాయులు లేరని బాలికలు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు అన్నారు. చదువు ప్రాముఖ్యత వివరిస్తూ, చదువుపై దృష్టి పెట్టాలని, చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ట్రైకార్ నోడల్ అధికారి శంకర్ రావు,సహాయ గిరిజన సంక్షేమ అధికారి జహీరోద్దీన్,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ రాజు,వార్డెన్ రమా కుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చురీ వాహనాలకు అడ్డాగా మానుకోట ప్రెస్ క్లబ్

**-మూతబడ్డ ప్రెస్ క్లబ్**
**-ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తున్న జర్నలిస్టులు**

తరంగాలు /మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం లోని ప్రెస్ క్లబ్ నిరుపయోగంగా మూతపడి ఉండడంతో ప్రారంభోత్సవం కొరకు ఎదురు చూస్తున్న జర్నలిస్టులు ...?మహబూబాబాద్ లోని సీనియర్ జర్నలిస్టులు ముందు చూపుతో జర్నలిస్టుల భవిష్యత్తు నూ దృష్టిలో ఉంచుకొని , ప్రెస్ క్లబ్ అడ్డాగా వార్తల సేకరణ, కార్యచరణను ప్రారంభించుటకు ఎంతగానో శ్రమించి , స్థలాన్ని ఏర్పరచుకొని , ప్రెస్ క్లబ్ ను నిర్మించడం జరిగింది. మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా ఏర్పడిన, గతంలో సీనియర్ జర్నలిస్టులు నిర్మించిన మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ఎక్కడి గొంగళి అక్కడే అనే మాదిరిగా, కార్యాచరణను ప్రారంభించే నేటి తరం (జర్నలిస్ట్ లు) వేరు , వేరు యూనియన్ల లొ ఉన్నత పదవులను అలంకరించిన యూనియన్ పెద్దలు వారి యొక్క స్థానాన్ని పదిల పరుచు కునేందుకు, కుంటి సాకులతో కాలాన్ని గడుపుతూ, ప్రెస్ క్లబ్ సమస్యను పట్టించుకునే పెద్ద మనుషులే కరువయ్యారు. మహబూబాబాద్ జిల్లాలోని మండలలలో స్థానిక జర్నలిస్టులు ప్రెస్ క్లబ్లు ఏర్పాట్లకు, జిల్లాలోని స్థానిక యూనియన్ల పెద్దలను ఆహ్వానించి వారి చేతుల మీదిగానే ప్రారంభోత్సవాలు జరుపుతున్న, మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడి సుమారుగా 8 సంవత్సరముల కాలం గడుస్తున్నను, యూనియన్ల కు అతీతంగా , జిల్లా ప్రెస్ క్లబ్ కొరకు యూనియన్ల ఐక్యత లోపంతో మహబూబాబాద్







పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను పట్టించుకునే నాధుడు లేక ప్రెస్ క్లబ్ భవనం మూగబోయింది. అన్ని రంగాలలో యువత ముందుకు రావాలని పదేపదే పెద్దలు ఆశాభావం వ్యక్త పరుస్తున్న నేటి తరంలో జర్నలిజం అనే మక్కువతో నేడు యువత విలేకరులుగా ముందుకు వస్తూ జర్నలిజంలో కొనసాగు తుండగా, నూతనంగా విచ్చేసిన జూనియర్ విలేకర్లకు సీనియర్లు వారి యొక్క అనుభవాన్ని తెలియపరిచి సమాజం యొక్క సమస్యల పరిష్కారానికి , ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు ఉండేలా సీనియర్ జర్నలిస్టులు , తమ అనుభవాన్ని జర్నలిజం మీద మక్కువతో ఈ వృత్తిలోకి వస్తున్న యువతకు దిశా, నిర్దేశం సీనియర్ జర్నలిస్టు మాత్రమే చేయగలరు. మహబూబాబాద్ పట్టణంలోని జర్నలిస్టు యూనియన్ లు అనేకం ఉండడంతో, అ ఆ యూనియన్ల ఉన్నత పదవులను అలంకరించిన పెద్దల మధ్య ఐక్యత లోపంతో , మహబూబాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగించ కుండా, ఉన్న ప్రెస్ క్లబ్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు ఆలోచన చేస్తూ నిధుల కొరకు గత ప్రభుత్వ హయాంలో మానుకోట ఎం ఎల్ ఏ శంకర్ నాయక్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎం ఎల్సీ తక్కేలపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మిగతా రాజకీయ నాయకులను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన నిధులు (విడుదల) ఇవ్వమని కోరగా, చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది. ప్రెస్ క్లబ్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తాం అని చెప్పి నటువంటి హామీని ఐక్యత లోపంతో కోల్పోయాం. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ స్థలం ఇరు వైపులా గవర్నమెంట్ హాస్పిటల్ అంబులెన్స్, మార్చురీ వాహనాలు , ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగుల వాహనాలు సైతం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలోనే ఇష్టాను సారంగా నిలుపుతూ, అసంఘటిత కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నందున, ప్రతి ఒక్క జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కొరకు ఐక్యతతో ముందుకు రండి. ప్రెస్ క్లబ్ బాధ్యతలు స్వీకరించుటకు అన్ని యూనియన్ల నుండి నాయకత్వం కొరకు పోటాపోటీ కచ్చితంగా ఉంటుంది. నిజంగా జర్నలిస్టుల మేలు కోరుకునే నాయకులు మీరే అయితే మహబూబాబాద్ పట్టణంలోని ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ ను యధావిధిగా ముందు ప్రారంభం చేసుకుని, డబ్బులు సమకూర్చు కున్న తర్వాత నూతన భవనం గురించి ఆలోచన చేసు కునేందుకు సహకరిస్తారు. మానుకోట ప్రెస్ క్లబ్ పునః ప్రారంభం దిశగా యూనియన్ల బాధ్యులు మొదట తాత్కాలిక మైన కమిటీని వేసి, ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నిక నిర్వహించి, సభ్యత్వాలను ఇస్తూ, జర్నలిస్టులకు అండగా ఉంటూ, ప్రెస్ క్లబ్ పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు గాను కృషి చేస్తారని ఆశిస్తూ, ఆశా భావం వ్యక్త పరుస్తున్న మహబూబాబాద్ జర్నలిస్టు లు.

# ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్.**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసి కేసులపాలై జైలు జీవితం గడిపిన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అన్నారు .శనివారం ఆయనవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వెంటనే ఝూర?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడా తెలంగాణఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేసి గుర్తింపు కార్డులు ఇచ్చి ఆరు గ్యారెంటీలో ఇచ్చిన ప్రకారంగా తెలంగాణఉద్యమకారులకు 25వేల రూపాయల పెన్షన్,250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి గౌరవించాలని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక మంది ఉద్యమకారులు కేసులపాలై ఆర్థికంగా నష్టపోయి కొంతమంది చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా రోడ్డున పడ్డారని వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారంగా హామీలను అన్నింటిని అమలు చేయాలని ఆయన అన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వలిగొండ మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన కూర శివప్రసాద్( 27)తన తమ్ముడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది దీనితో తీవ్ర మనస్థాపానికి గురైన శివప్రసాద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు దీనిపై మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.

# నేడు జరిగే లోఫర్ ప్రతిభ పురస్కారాలను నాయి బ్రాహ్మణులు విజయవంతం చేయాలి

**-జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్**



తరంగాలు -నెల్లికుదురు

శనివారం మండల కేంద్రంలో మౌనేందర్ మాట్లాడుతూ.. నేడు జరగబోయే లోఫర్ ప్రతిభా పురస్కారాలను నాయి బ్రాహ్మణులు విజయవంతం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్ పిలుపు నిచ్చారు. మహబూబాద్ లోని గంగపుత్ర భవనంలో నోఫా ఆధ్వర్యంలో ప్రతిభగల విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు అందివ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. 2023 24విద్య సంవత్సరంలో అత్యధిక ఉత్తర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులకు, ఇటీవల ప్రవేట్ సాఫ్ట్వేర్ ఉద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి పురస్కారాలు అందుతాయని వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానాలు జరుగుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నాయి బ్రాహ్మణులు జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు, సంఘ బాధ్యులు అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

# కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి పోలీస్ వారి ఆర్థిక సహాయం

తరంగాలు మహబూబాబాద్



గూడూరు సీఐ గన్ మెన్ గా విధులు నిర్వహిస్తు మండల కేంద్రంలో లారీ ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018 బ్యాచ్ ) వారి అధికారులు మరియు తోటి సహెూద్యోగులు పాపారావు కుటుంబాన్ని ఆదుకోవాలని సదుద్దేశంతో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబురావు,ఎస్.ఐ నగేష్, కొత్తగూడ ఎస్.ఐ దిలీప్, గంగారం. ఎస్.ఐ రవి మరియు ఆయా పోలీస్ స్టేషన్ సిబ్బంది అంతా కలిసి రూ. 2లక్షల 10 వేల రూపాయలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. దానికి సంబంధించిన చెక్కును శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్., చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సీఐ బాబురావు, సీఐ శరవయ్య, సీఐ ఉపేందర్,ఎస్ఐలు నగేష్, దిలీప్, రవి, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ లో భోజనం సరిగా పెట్టడం లేదు

**-స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయింపు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : వైరా మండలం రెబ్బవరం గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థినులకు భోజనం సరిగా వండటం లేదని,సరిగా పెట్టడం లేదని తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాయబడిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించవలసి ఉండగా పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. సరైన విధానంలో వంట చేయడం లేదని,విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అధికారులు కలగజేసుకొని పాఠశాల పై తగు చర్య తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి డిమాండ్ చేస్తున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి






**-జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**
షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.
శనివారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన ఎస్పీ రోహిత్ రాజ్ మరియు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం లో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.ఈ సమావేశం లో ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా లో షెడ్యూల్ తెగల అభివృద్ధికి చేపడుతున్న పనుల గురించి జాతీయ కమిషన్ సభ్యుడికి వివరించారు.అనంతరం జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లా లో వున్న అన్ని మైనింగ్ కాంట్రాక్టు వివరాలు అన్ని పది రోజుల్లో నివేదికలు సమర్పించాలి. ఇది గిరిజన జిల్లా వారికి అన్ని హక్కులు ఉంటాయి, కానీ ఇక్కడ పేరు గిరిజనులది పెత్తనం గిరిజనేతరులు చేస్తున్నారు. నేను ఈ జిల్లా వాడినే నాకు అన్ని తెలుసు, గిరిజనులు హక్కులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి.జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు.తెలంగాణ లో ప్రధానంగా నాలుగు ఉమ్మడి జిల్లాలు అయినా ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ మరియు మహబూబాబాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి పెడతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్,ఎస్ ఈ ఎన్ పి డి సి ఎల్ కొత్తగూడెం బికం సింగ్,ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, ట్రావెల్ వెల్ఫేర్ డిడి మానెమ్మ,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సిపిఓ శ్రీనివాసరావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా సంక్షేమ అధికారి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, సివిల్ సప్లైస్ అధికారిని రుక్మిణి, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక కర్షకుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న కానిస్టేబుల్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

**-కెవిపిఎస్**




**తరంగాలు -నర్సింహులపేట.**
నర్సింహులపేట మండల కేంద్రంలో శనివారం వారంతపు సంతలో కాయ కూరలు పండించే రైతులు వ్యాపారుల పట్ల నర్సింహులపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విజయ్ దురుసుగా ప్రవర్తించిన తీరు పట్ల ప్రజలు నెవ్వరా పోయేలా చేసింది.వివరాల్లోకి వెళితే అంబేద్కర్ సెంటర్లో జయపురం గ్రామానికి చెందిన రైతు మందుల యాకుబ్ పండించిన కూరగాయలు సంతలో ఆటోలో తీసుకొచ్చి వేసి వస్తున్న క్రమంలో అటువైపు వస్తున్న కానిస్టేబుల్ విజయ్ ఆటోను చూసి ఇక్కడ ఎందుకు ఆపావురా పొద్దుగాలనే తాగినావా రా ఆటోని తీసుకువచ్చి స్టేషన్ లో పెట్టు అని చేతిలో ఉన్న సెల్ ఫోన్ గుంజుకుపోయి స్టేషన్ కి పోయాక దురుసు ప్రవర్తనతో విపరీతమైన బూతులు తిడుతూ నీకు దిక్కున చోట చెప్పుకో అని ఆర్డర్స్ వేస్తూ చిందులు వేశాడుఖద్దరు చొక్కాలు వేసుకునే రాజకీయ నాయకుల వద్ద సలాం చేస్తూ కార్మిక కర్షక రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్ విజయ్ తీరును కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుంది రైతులపై దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్ విజయ్ పై ఉన్నతాధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది.

## ఉచిత విద్యుత్ దరఖాస్తుల సవరణ

ప్రజాపాలన దరఖాస్తులో సాంకేతిక ఇతర కారణాలతో యుసీఎస్ సంఖ్య తప్పుగా నమోదైన విద్యుత్ వినియోగదారులు వాటిని సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం మళ్ళీ అవకాశం కల్పించినట్లు సహాయ గుణాంకాధికారి రమేష్, డి ఈఈ విజయ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. యు ఎస్ సీ నెంబర్ తో పాటు చిరునామా కూడా సరిదిద్దుకునే అవకాశం వచ్చిందని సంబంధిత సేవా కేంద్రాల్లో వాటిని సవరించుకోవాలని వారు కోరారు.

## బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ లోకి పరుగెడుతున్న జనం

**-జియో ఎయిర్టెల్ వోడాఫోన్ రేట్లు పెంచేయడంతో బిఎస్ఎన్ఎల్ లోకి మారుతున్న కష్టమర్లు.**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని శ్వేత టెలి మొబైల్ షాపు నందు ప్రతిరోజు చాలామంది ఇతర నెట్వర్క్ నుండి బిఎస్ఎన్ఎల్ లోకి మారడంజరుగుతుంది. అందరూ న్యూ సిమ్ కార్డు 249 ప్లాన్ తో యాక్టివేట్ అవుతూ ఉన్నారు.ఎక్కువగా ఇతర నెట్వర్క్ ల నుండి పోర్ట్ మారే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది.నెట్వర్క్ సిగ్నల్ చాలా బాగా రావడం ఇందుకు ఒక కారణంగాచెప్పవచ్చు.ఇంటర్నెట్ కూడా హై స్పీడ్ నెట్వర్క్ అందించడం 45 రోజుల కాల వ్యవధితో అన్లిమిటెడ్ కాలింగ్ డైలీ 2%స్త్రఎ% డేటా ఇవ్వడమే ఈ యొక్క మార్పునకు కారణం అవుతుంది.పాత నెట్వర్క్ అయినా బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థలోకి ఎక్కువమంది చేరడానికిమొగ్గుచూపుతున్నారు.వలిగొండలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్వేత సెల్ పాయింట్ యజమాని సంతోష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మాషాపు నందు ప్రతిరోజు భారీగా సిమ్ములు యాక్టివేషన్ అవుతున్నాయి. ఎవరైనా బిఎస్ఎన్ నెట్వర్క్ లోకి మారనుకునేవారు మా యొక్క ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు.8977303080 ఆయన అన్నారు. మధ్యతరగతి వారికి కూడా అందుబాటు ధరలో ఉండే నెట్వర్క్ ఒక్క బిఎస్ఎన్ఎల్ మాత్రమే అందుకే ఈ యొక్క బిఎస్ఎన్ నెట్వర్క్ కు మారి నాణ్యమైన సమర్థవంతమైన మొబైల్ నెట్వర్క్ ని అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరుచున్నాను.

# ప్రజా పాలన సేవ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా








**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా దేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దరకాస్తుల నమోదు,సవరణను పరిశీలించి,ఇప్పటివరకు వరకు స్వీకరించిన దరఖాస్తులను తనిఖీ చేసి నమోదు చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలకు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ కి లబ్ధి అందని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకుని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నందు నమోదు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,మండల తహశీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, ఆర్ ఐ కృష్ణ స్వామి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ ఎమ్మెల్యేలు కార్పొరేటర్ జక్కుల

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
శనివారం రోజు కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో, తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే అభివృద్ధి పనులపై రైల్వే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లపై ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశం (కాన్ఫరెన్స్) కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య,స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజాలి ఈ సమావేశ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది... అనంతరం వరంగల్ ఎంపీగా భారీ మెజార్టీ విజయం సాధించి మొట్టమొదటిసారి కాజీపేటకు విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానం చేసిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ




కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ఏర్పాటు చేయాలని, కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అమలు చేయించాలని, కాజీపేట రైల్వే అభివృద్ధి మీతోనే సాధ్యమని ఎంపీ ని కోరడం జరిగింది.. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న గౌరవ నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ నాయకులు దేవులపల్లి రాఘవేంద్ర, మజ్దూర్ జోనల్ అధ్యక్షులు కాల్వల శ్రీనివాస్,సికింద్రాబాద్ సంగ్ డివిజన్ అధ్యక్షులు మురళీకృష్ణ, కొండ్ర నర్సింగరావు,సంఘ్ మజ్దూర్ యూనియన్ రైల్వే ఎంప్లాయిస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబానికి వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నల్లతీగల సాయమ్మ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాలర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి 4వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట గ్రామ ప్రముఖులు జన్ను రాములు,శ్యామ్ రావు,రామారావు,రాజు,సాంబరాజు, తదితరులు ఉన్నారు

## కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శనివారం రోజు గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కుడా చైర్మన్ కీ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు ఇనగాలకు ఆశీర్వచనం పలికారు.ఈ సందర్భంగా ఆలయ స్థితిగతులపై ఆలయ ఈవో తో చర్చించారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతంలో మొక్కను నాటారు. ఈసందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటలని పిలుపునిచ్చారు.

## ఐనవోలు ఎస్సై ని కలిసిన సిపిఎం ప్రతినిధి బృందం



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ఐనవోలు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పస్తం శ్రీనివాస్ ను సిపిఎం ఐనవోలు మండల ప్రతినిధి బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఎస్సై కి బొకే అందజేసి, శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ఐనవోలు లో ట్రైనింగ్ చేసి ఎస్ఐగా ఇక్కడికి రావడం చాలా సంతోషమని అన్నారు. ఎస్సై. పి. శ్రీనివాస్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఎం మండల నాయకులు కుంకాల నారాయణరెడ్డి. గుండెకారి బాబురావు. మడిగే నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ జాగిలాలతో తనిఖీలు

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**-గంజాయి లాంటి మత్తు పదార్థాలను కనిపెట్టడానికి పోలీస్ జాగిలాలతో తనిఖీలు**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి, అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన రెండు పోలీస్ జాగిలాలతో జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు మరియు వ్యాపార సముదాయాలలో నిత్యం తనిఖీలు చేపట్టడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా డాగ్ స్క్వాడ్ లోని పోలీస్ జాగిలాలైన రీనా,గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందడం జరిగింది.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను కనిపెట్టడంలో ఈ రెండు జాగిలాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకుందాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐ పి ఎస్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
శాంతియుత వాతావరంలో పండుగలను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. మొహర్రం,తొలి ఏకాదశి పండుగలు సమీపిస్తున్న వేళ సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి పరిరక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. వరంగల్,హనుమకొండ,కాజీపేట ప్రాంతాలకు చెందిన వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ శాంతి పరిరక్షణ కమిటీ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ



సమావేశంలో ముందుగా పండుగల వేళ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు వివిధ మత పెద్దలు అధికారులకు పలుసూచనలు చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చరిత్ర వున్న మన ఓరుగల్లు నగరంలో ప్రజలందరు పండుగలను సోదరభావంతో కల్సి జరుపుకోవడం ఇక్కడి ప్రజల ప్రత్యేకతని, ముఖ్యంగా పండుగల సమయంలో ప్రతి ఒక్కరు ఇతర మతాలను గౌరవిస్తూ పండుగులను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇదే సమావేశంలో గంజాయిపై పోలీస్ కమిషనర్ ప్రస్తావిస్తూ మతాలు ఏవైనా ముందుగా తమ పిల్లలను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని, ప్రధానంగా తమ పిల్లల కార్యకలాపాలతో, వ్యవహారశ్కెలిపై పెద్దలు గమనించాలని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలనకు అన్ని మతాల వారు తమ వంతు సహకారాన్ని అందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, ఏసిపిలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, తిరుమల్‌తో పాటు ఇన్స్పెక్టర్లు, మత పెద్దలు పాల్గోన్నారు.

## గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రం నుండి ఆలేరు,రాజపేట వెల్లె యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డంతా గుంతల మాయమైనందున రోడ్డుకు గతంలో ఎన్ని సార్లు మరమ్మత్తులు చేసిన మట్టి మరమ్మతులు నిలువలేదని కావున శనివారం రోజు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశానుసారం చౌరస్తాలో వున్న గుంతలలో సీసీ ప్యాచులు పోయడం మొదలు పెట్టిన యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్,వైస్ చైర్మన్ మెడబోయిన కాటం రాజ్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి , ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిట్టు హరీష్, బరిగే రాంచందర్,చిన్న జానకిరామ్,గుడ్ల నరేష్,బూడిద మధు,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ అభివృద్ధికై శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



హైదరాబాదులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో జిల్లా అధ్యక్షులు ,పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు . ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కి డా. రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పలను చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజా పాలనే తన లక్ష్యంగా శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వారి సూచన మేరకు నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో గత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల్లో ఉంటూ ప్రశ్నించే గొంతుకగా వారు చెప్పిన సూచనలు అనుసరిస్తూ ప్రతి ఒక్క పార్టీ కార్యక్రమంలో పాల్గొని ఎన్నో కేసులు మాపై పెట్టిన భయపడకుండా ఎదురు నిలిచి నాయిని రాజేందర్ రెడ్డి అడుగులో అడుగై నడిచి రేవంత్ రెడ్డి సూచించిన సలహా మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా పాల్గొ నందుకు చాలా సంతోషంగా ఉంది . ఏఐసీసీ టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ గా నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ గడిచిన ఎన్నికల్లో ప్రతిరోజు బిజెపి, బిఆర్ఎస్ పై ప్రశ్నల వర్షం కురిపిస్తు, వారికి కౌంటర్ ఇస్తూ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రతి రోజు అహర్నిశలు బడుగు బలహీన వర్గాలకు చేరువలో ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ ఎన్నికల్లోను,పార్లమెంటు ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో రేవంత్ రెడ్డి సారధ్యంలో నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో పాలు పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను . వరంగల్ అభివృద్ధికు మన ముఖ్యమంత్రి కృషి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందని రామకృష్ణ చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజల్లో వుంటూ పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ కోసం ఇంకా అహర్నిశలు పని చేస్తానని డాక్టర్ రామకృష్ణ అన్నారు.


## కేయూ హాస్టల్ లలోజరిగే ప్రమాద ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- పి.డి.ఎస్.యు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
గత కొంతకాలంగా కాకతీయ యూనివర్సిటీ పోతన హాస్టల్ లోని వివిధ రూములల్లో పై పెచ్చులు ఊడి విద్యార్థినిలపై పడి తీవ్ర గాయాల పాలవుతున్న ముందస్తుగా ప్రమాదాలు జరగకుండా అరికట్టే చర్యలు తీసుకోవడంలో సంబంధిత యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,కె.యు. అధ్యక్షులు అశోక్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం కె.యు.లోని పోతన హాస్టల్ లోని పెచ్చులూడిపోయిన రూములను పి.డి.ఎస్.యు. ప్రతినిధి బృందం పరిశీలించి, విద్యార్థినీలకు మనోధైర్యాన్ని కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు అశోక్ లు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి తల్లిదండ్రులను వదిలిపెట్టి ఉన్నతవిద్యనభ్యసించా డానికి కె.యు.కు వచ్చిన విద్యార్థినిల ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత యూనివర్సిటీ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే యూనివర్సిటీ అధికారులు హడావిడి చేస్తున్నారని,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారే తప్ప ఆచరణలో కనీసం హాస్టల్స్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని తెలిపారు. యూనివర్సిటీ అధికారుల నిరంతర పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు జరుగుతున్నా యని అన్నారు.హాస్టల్స్ లో జరిగే ప్రమాదాల వలన విద్యార్థినిలకు ఏదైనా జరగరానిది జరిగి ప్రాణ నష్టం సంభవిస్తే దానికి యూనివర్సిటీ అధికారులు,రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు. యూనివర్సిటీ అభిరామ్ రమేష్, పృధ్వి, నరేష్,అనూష ,అఖిల, హైమ, పూజిత, సోనీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వరద రాజేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన కూడా చైర్మన్





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
కుడా చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం రోజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిసిన చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈ సందర్భంగా వరద రాజేశ్వరరావు వెంకట్రామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.సీనియర్ న్యాయవాది,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావు అమరేందర్ రెడ్డి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియచేశారు

# ఎడ్యుకేషన్ హబ్ గా ఓరుగల్లును అభివృద్ధి చేస్తా






-ఓరుగల్లు కోట నుండి ఎర్రకోటకు తనను పంపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

-ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
వరంగల్ ను ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం మడికొండ, సత్య సాయి కన్వెన్షన్ హాల్లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు , అభిమానులు ఎంపీ కడియం కావ్యకి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ ఓరుగల్లు కోట నుండి ఎర్రకోటకు తనను పంపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించిన వర్ధన్నపేట ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. నరేంద్ర మోడీ ఓటమి భయంతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పాలనలో కాళ్లు విరిగిన మోడీ ఒక వైపు నితీష్ కుమార్ మరో వైపు చంద్రబాబు చేతి కర్రల సహాయంతో మోడీ నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల గడువు మరికొంత కాలం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్రాన్ని కోరడంతో గడువు పెరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు 24 గం. లు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి , హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, హనుమకొండ జిల్లా కోసాన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల ఉపాధ్యక్షులు నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం




-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి

**తరంగాలు/తొర్రూరు:**
రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన 185 మంది బాధితులకు మంజురైన 49 లక్షల 4 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు..

# ప్రకృతి కన్నతల్లి లాంటిది...

-అరబిందో ప్రిన్సిపల్ దిలీప్ సింగ్...




**తరంగాలుద ప్రతినిధి/వర్ధన్నపేట**
ప్రకృతి కన్నతల్లి లాంటిదని దానిని కాపాడుకోవడం సామాజిక బాధ్యత అని అరబిందో పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ అన్నారు. శనివారం గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. మానవ మనుగడ సాగాలంటే పర్యావరణం దెబ్బతినకుండా చూసుకోవాలని, దానికి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి దాని పరిరక్షణ కూడా చూసుకోవాలన్నారు. ఇదే భావితరాలకు మనం ఇచ్చే గొప్ప బహుమతి అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు మీ ఇంటి వద్ద మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వర్, అకాడమీక్ డీన్ వీరన్న, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పనులతో పాటు నూతన పనులను త్వరలోనే చేపడుతాం

-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్తరంగాలు**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని కావ్య ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, నూతన రోడ్డు నిర్మాణ పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేసి నూతనంగా చేపట్టవలసిన పనులపై వ్యయ ప్రణాళికలు రూపొందించి పనులకు శంకుస్థాపన త్వరలోనే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న బాబు, కోశాధికారి రామకృష్ణ, సంక్షేమ సంఘం సభ్యులు ప్రసాద్, శ్రీకాంత్, వి.ఎన్ చారి, ఎస్. మురళి, కె. మురళి, సరిత, సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# చేసింది 19 సినిమాలే..
# ఫిల్మ్‌ఫేర్‌లో సాయిపల్లవి కొత్త రికార్డు

కథానాయికగా అడుగుపెట్టిన వేళావిశేషం. అనతికాలంలోనే అద్భుతమైన పేరుప్రఖ్యాతులు సొంతం చేసుకున్నది అగ్ర నటి సాయిపల్లవి శంతామర్రై. తొమ్మిదేళ్ల కెరీర్. చేసింది 19 సినిమాలు. ఈ కాస్త పిరియడ్‌లోనే ఆరు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకోవడం సామాన్యమైన విషయం కాదు. ఇప్పటివరకూ ఆరు ఫిల్మ్‌ఫేర్స్ అందుకున్న కథానాయిక దేశంలోనే లేరు. పాతతరం కథానాయిక నూతన్ సమర్థ్, సీనియర్ కథానాయిక కాజోల్, అలియాభట్, వీరితోపాటు సాయిపల్లవి ఇప్పటివరకూ తలా అయిదుసార్లు ఫిల్మ్‌ఫేర్లు అందుకొని టాప్ లిస్ట్ ఉన్నారు. రీసెంట్‌గా ప్రకటించిన ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో అందర్నీ వెనక్కినెట్టి ఆరో ఫిల్మ్‌ఫేర్‌కు ఎంపికయ్యింది సాయిపల్లవి. ఇది నిజంగా గొప్ప విషయం. తొలి సినిమా 'ప్రేమమ్', తొలి తెలుగు సినిమా 'ఫిదా', శ్యామ్‌సింగరాయ్, లవ్‌స్టోరీ, గార్గి సినిమాలకు గాను అయిదుసార్లు ఫిల్మ్‌ఫేర్‌లు అందుకున్న సాయిపల్లవి, 2022 సంవత్సరానికి గాను 'విరాటపర్వం' సినిమాకు బెస్ట్ యాక్ట్రస్‌గా ఆరోసారి ఫిల్మ్‌ఫేర్‌ని అందుకోనున్నది. పైగా వాటిలో నాలుగు తెలుగు సినిమాలే కావడం విశేషం. ఈ సందర్భంగా సాయిపల్లవిపై ప్రశంసల వర్షం కురుస్తున్నది




# వేయికోట్ల క్లబ్బులో కల్కి ప్రభాస్ కర్ణుడి గెటప్ విడుదల

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తోంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కర్ణుడి గెటప్‌లో ఉన్న ప్రభాస్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడవ సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ పేరిటా ఉన్నాయి. యూనివర్శల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు కొత్త అనుభూతిని పంచుతుంది. చాలా కాలం తరువాత థియేటర్లు ప్రేక్షకులతో కళ కళలాడుతున్నాయి. గత కొంతకాలంగా సినిమాలు లేక, సరైన కంటెంట్‌తో సినిమాలు రాక విసిగిపోయిన ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతితో పాటు మంచి సినిమా చూశామన్న ఆనందాన్ని ఇచ్చింది. అందుకే ప్రేక్షకులు ఈ చిత్రానికి అత్యంత భారీ విజయాన్ని అందించారు. ముఖ్యంగా చిత్రంలో వున్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్, విజువల్స్ చూసి, తెలుగు సినిమా స్థాయిని ప్రశంసిస్తున్నారు. దీంతో పాటు ఈ చిత్రానికి సమయం కూడా కలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో ఇంతటి భారీ స్థాయి సినిమా రాకపోవడంతో పాటు సినిమాకు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజీగా మారింది. సినిమాలో కీలకంగా వున్న బుజ్జి కారు, ఇలా సినిమాలో పాటు చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు అలరించే అంశాలు ఈ చిత్రంలో వుండటం కూడా మరో కారణం.

# మమ్ముట్టితో జతకట్టిన నయనతార

## -మళయాళ మూవీలో తళుక్కుమననున్న తార

ఈ ఏడాది ప్రారంభంలో 'భమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. ముమ్ముట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు. అక్కడ సంప్రదాయ దుస్తుల్లో మెరిశారీ జంట. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు నయన్. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం నయన్ చేతిలో తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పది చిత్రాలున్నాయి.





# లావుగా ఉంటే ..పెళ్లి చేసుకోకూడదా

## నటి రోహిణి ఒకింత ఆగ్రహం

తన గురించి వ్యక్తిగత విమర్శలు చేసిన ఒక సీనియర్ జర్నలిస్ట్‌ను ఉద్దేశించి నటి రోహిణి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ విషయం గురించైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాలో తాజాగా వీడియో షేర్ చేశారు. బర్త్‌డే బాయ్' ప్రమోషన్స్‌లో భాగంగా రేవ్ పార్టీ థీమ్‌తో ఒక ప్రాంక్ వీడియో చేశా. సోషల్‌మీడియాలో అది బాగా వైరల్‌గా మారింది. ఇది కేవలం ప్రమోషన్ మాత్రమేనని, నిజమైన రేవ్ పార్టీ కాదని చాలామందికి అర్థమైంది. ఆ వీడియోపై ఇటీవల ఒక సీనియర్ జర్నలిస్ట్ ఇచ్చిన ఇంటర్వ్యూ చూశా. ఏదైనా సంఘటన గురించి మాట్లాడేటప్పుడు అది నిజమా? కాదా? అనేది తెలుసుకొని మాట్లాడాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు కామెంట్స్ చేయకూడదు. నేను మందు తాగను. సినిమాల్లో భాగంగా కొన్ని సీన్స్‌లో అలా కనిపించినంత మాత్రాన బయట అలా చేస్తామా? వ్యక్తిగతంగాను కామెంట్స్ చేశారు. సర్జరీ కారణంగా నేను లావయ్యానని.. పెళ్లి చేసుకునే ఉద్దేశం తనకు లేదన్నారు. లావుగా ఉంటే పెళ్లి చేసుకోకూడదా? జర్నలిస్టులంటే నిజానిజాలను తెలుసుకొని ప్రజలకు సరైన సమాచారాన్ని అందించేవారు. ఏమీ తెలుసుకోకుండా వచ్చి ఇలా ఇంటర్వ్యూల్లో కూర్చొనేవాళ్లు కాదు. మీరెలా సీనియర్ జర్నలిస్ట్ అయ్యారో అర్థంకావడం లేదు. మీకు ఏమీ వర్క్ లేకపోతే ఇంట్లో విశ్రాంతి తీసుకోండి. ఏమీ తెలుసుకోకుండా ఇలా ఊరికే మాట్లాడకండి. మీరు పెద్దవారు కాబట్టి ఇంత మర్యాదగా మాట్లాడుతున్నా. మీ స్థానంలో వేరే ఎవరైనా ఉండుంటే నా సమాధానం మరోలా ఉండేది' అంటూ ఆమె సీరియస్ అయ్యారు. జబర్దస్త్ కామెడీ షోతో రోహిణి ఫేమ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో యాక్ట్ చేస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**